# ఈ పుస్తకములోని వరుస ఆలోచనా సరళి

## The Sequential Path of Thought in This Book

## ఉపోద్ఘాతము

వారి బైబిలు అధ్యయనములో, విశ్వాస స్థాయిలో మరియు ఆత్మీయ ఎదుగు దలలో కీలకమైన వ్యక్తులుగా తమ్మును తాము స్థాపించుకొనునట్లు, క్రైస్తవులకు సహాయపడుటకు ఈ పుస్తకములోని పాఠములయందలి లేఖనములు సమర్పింప బడినవి. మూడు స్థాయిలలో మనమెక్కడ నిలువబడియున్నామో క్రైస్తవులు తెలిసికొన వలసియున్నది. మనమెక్కడ నిలువబడియున్నామో తెలిసికొనిన తరువాత, దేవుని రాజ్యములోనికి మన ఆత్మీయ "విశ్వాస ద్వారము"ను విశాలముగా తెరచుట కొరకు, మన వరుస బైబిలు అధ్యయనములో పైకి కదలవచ్చును. క్రైస్తవులు యేసుక్రీస్తు రాజ్యపౌరులైయున్నారు. ఆయన రాజ్యము, దేవుని చిత్తము మరియు దేవుని రాజ్య పరిధిలో పనిజేస్తుంది. మొదటి పాఠమునందలి లేఖనములలోని క్రైస్తవుల విశ్వాసము, ఆయన రాజ్యములోని పౌరసత్వముతో దేవుని పిల్లలుగా మన గుర్తింపును స్థాపిస్తుంది (రోమా 8:16; ఫిలిప్పీ. 3:20). మన గుర్తింపు మరియు పౌరసత్వము మన "ఆత్మలలో" దేవుని రాజ్య శక్తిఅవుతుంది (1 కొరింథీ. 4:20). ఈ ఆత్మీయ దీవెనలు, క్రైస్తవులను "మహిమ నుండి అధిక మహిమ"కు నడచు ఆత్మీయ ఎదుగుదల పథములో ముందుకు నడపిస్తుంది (2 కొరింథీ. 6:18). మొదటి పాఠములోని లేఖన ములయందు విశ్వాసాభివృద్ధి చేసికొనని క్రైస్తవుడు, మిగతా పాఠములలోని లేఖనములలో విశ్వాసా భివృద్ధి చేసికొనుటకు కష్టపడవలసి వచ్చును.

ప్రతి పాఠము యొక్క అంశమును గూర్చి క్లుప్త ప్రకటన చేయుటకు ఈ పాఠము ఉద్దేశింపబడినది. "వరుస ఆలోచన సరళిని" అనుసరించుట యొక్క ఉద్దేశము, మన ఆత్మీయ ఎదుగుదలను వృద్ధిచేయు బైబిలు అధ్యయన పద్ధతిని మెరుగుపరచు టయైయున్నది. ఈ పద్ధతి, ప్రపంచమంతట లౌకిక బడులలో విద్యార్థులకు నిర్ణయిం పబడిన పాఠ్యాంశ అధ్యయనముపై ఆధారపడి ఉన్నది. విద్యార్థులు తరువాతి కోర్సు నందు తమ పేరులు నమోదు చేయించుకొనుటకు ముందు, కొన్ని అంశములు అర్థము చేసికొనవలసియున్నది. ప్రజలందరు నేర్చుకొను పద్ధతిని దేవుడు రూపించి నందున, బైబిలు విద్యార్థులు కూడ లౌకిక విద్యలో నేర్చుకొను విధానములోనే ఆత్మీయ ముగా నేర్చుకొనవలసియున్నది. క్రైస్తవులు మారుమనస్సులో దేవుని వాక్యమును అర్థము చేసికొనవలెను మరియు మనము నేర్చుకొనిన దానిలో మన హృదయములో విశ్వాస మును అభివృద్ధిచేసికొనవలెను. మన మనస్సులు, హృదయములలో నేర్చుకొనుట, మన వ్యక్తిత్వము, శీలములోనికి అంతర్గతము కావలెను; అప్పుడు మనము నీతి ప్రవర్తనను అభ్యాసిస్తాము. మన మనస్సులు, హృదయములలో నేర్చుకొన్నదానిని మనలో అంతర్గమగునట్లు చూచుటకు, నీతిని అభ్యసించుట, క్రైస్తవులు నేర్చుకొను అభ్యాసమవుతుంది. ఉదాహరణకు, "కనికరముగలవారు ధన్యులు వారు కనికరము పొందుదురు" మత్తయి 5:7 అని మనము యేసు దగ్గర నుండి నేర్చుకొనినాము. మనము కనికరముగల క్రైస్తవులముగా ఉండ కోరుకొనినట్లయితే, మనము ఇతరుల పట్ల కనికరముగలవారమై యుండుటకు సాధనచేయవలెను. యాకోబు 2:12, 13 చూడండి.

యేసు ఉద్రేక వైఖరులను అభివృద్ధిపరచుకొనుట మాత్రమే పరలోకమార్గమై యున్నది. సిలువ యొక్క కృప, పాప మరణముల అధికారము నుండి మనకు స్వాతంత్ర్యమును ఇస్తుంది; అప్పుడు ప్రాచీన స్వభావమును విడిచిపెట్టి నవీన స్వభావ మును ధరించుట ద్వారా మనము తిరిగి నూతనపరచబడవచ్చును (రోమా 8:1; ఎఫెసీ. 4:22-24). "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే అది క్రియలవలన కలిగినది కాదుగనుక ఎవడును అతిశయపడ వీలులేదు" ఎఫెసీ. 2:8, 9. కృపచేత పరలోకమునకు వెళ్ళుటకు రక్షింపబడియున్నామని మత ప్రజలు ఆలోచించవలెనని సాతానుడు కోరు కొంటున్నాడు. "సత్క్రియలు చేయుటకు" ఎఫెసీ. 2:10-మనము సృజింపబడిన విధానములోనే అభివృద్ధి చెందగలుగునట్లు, విశ్వాసము ద్వారా కృపచేతనే క్రైస్తవులు దేవునితో సమాధానము కలిగియున్నారు. బైబిలు తరగతులకు, ఆరాధనలకు కేవలము హాజరగుటవలన మనము దేవుని పిల్లలముగా అభివృద్ధిచెందము. అవి ప్రాముఖ్యమే అయితే దేవుడు ప్రేమ స్వరూపియైయున్నాడు. క్రైస్తవులు ప్రేమ అగుటకు ప్రేమించ వలసియున్నది. విశ్వాసము మనలో "సంపూర్ణమైనట్లు"గానే ప్రేమను సాధనచేయుట ద్వారా, "ప్రేమ మనయందు సంపూర్ణమగును" 1 యోహాను 4:12.

ఎవరైతే వారి బైబిలు అధ్యయనములో, విశ్వాసము మరియు ఆత్మీయ ఎదుగు దలతో ఇబ్బందిపడుతున్నారో అలాంటి క్రైస్తవులకు సహాయపడుటకు ఈ పుస్తకము ఉద్దేశింపబడినది. "విశ్వాసము నుండి విశ్వాసమునకు" ఎదుగుటకు వారు కొన్ని ముఖ్యమైన అంశములను "దాటించివేయుట"వలన వారి సమస్య పెద్దదై ఉంటుంది (రోమా 1:17). "మహిమ నుండి మహిమ"కు అభివృద్ధి చెందకుండుటకు, ఆత్మీయ ముగా ఎదుగుటలో తప్పిపోవుటకు ఇది కారణమైయుండవచ్చును. "సత్క్రియలు చేయుటకు" మనము ఎక్కడ, ఎలా తప్పిపోతున్నామో తెలిసికొనుటకు, క్రైస్తవులు, మనలను మనము పరీక్షించుకొనవచ్చును. "సోమరులు, నిష్ఫలులు" అయిన క్రైస్తవులు, విశ్వాసముతో లేక హృదయపూర్వకముగా పాపము చేయుటతో ఇబ్బంది కలిగిఉంటారు.1 పేతురు 1:8 చూడండి.

ఈ పుస్తకములోని పాఠములను చదువుట కొరకు చదువరులను సిద్ధపరచుటకు ఈ పొడిగింపబడిన ముందుమాట మరియు ఉపోద్ఘాతము సమర్పింపబడినవి. ముందుమాట మరియు ఉపోద్ఘాతమును గూర్చి దృష్టిపెట్టిన వివరణలు క్రిందివ్వ బడినవి.

## పాఠము

**ముందుమాట:** దమస్కుకు పోవు మార్గములో అపొస్తలుడైన పౌలుకు యేసుక్రీస్తు ఇచ్చిన ఆజ్ఞ ఇది:

> *నేను ఈ ప్రజలవలనను అన్యజనులవలనను హాని కలుగకుండ నిన్ను కాపాడెదను; వారు చీకటిలోనుండి వెలుగులోనికి సాతాను అధికారమునుండి దేవుని వైపునకు తిరిగి, నాయందలి విశ్వాసముచేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్య మును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారి యొద్దకు పంపెదనని చెప్పెను. అపొ. కార్య. 26:16-18*

ఈ పుస్తకములో ఈ లేఖనము మరల మరల అన్వయించబడినది. కాలమునకు ముందు, ఇప్పుడు మరియు కాలము అంతము అయిపోయిన తరువాత ఉండు దానిని గూర్చిన అధ్యయనము యొక్క సమాచారమును పౌలు ఆజ్ఞ కలిగి ఉన్నది. కాలమునకు ముందు దేవుని రాజ్యమున్నది, కాలములో ఇప్పుడు దేవుని రాజ్యమున్నది మరియు కాలము అంతమయిన తరువాత దేవుని రాజ్యముంటుంది. దేవుడు ఆయన రాజ్యము ఆత్మసంబంధమైనవి మరియు నిత్యమైనవి మానవుల సృష్టికి ముందుగాని లేక సృష్టి సమయములోగాని ఏదో ఒక దశలో, దయ్యములు నివసించు రాజ్యమును నిర్వహించుటకు సాతానుడు అనుమతింపబడినాడు. ఇప్పుడు వాడు, భూమిమీద నివసిస్తున్న గొప్పసంఖ్యగల ఏడువందల కోట్ల మానవులను తన చీకటి రాజ్యములోనికి చెరతీసికొనిపోయినాడు. "నా సంఘమును కట్టుదును" మత్తయి 16:16-20 అని యేసు చెప్పినప్పుడు, ఏమి చేయుటకు యేసు ఉపాయము పన్నినాడో, తెలిసికొనుటకు, పౌలుకు ఇచ్చిన ఆజ్ఞలో యేసు తెలియజేసిన రెండు రాజ్యములను విశ్వాసము ద్వారా స్పష్టముగా గ్రహించవలసియున్నది. ఆయన ఇప్పుడు ఏమి చేస్తున్నాడో, ఎఫెసీ. 2:19-22లో వివరించబడినది. ఆయన సాతాను రాజ్యములో నుండి బయటకు పిలిచిన విమోచింపబడిన పాపులతో తన తండ్రి కొరకు భూమిపై దేవాలయమును కడుతున్నాడు.

యేసుక్రీస్తు తిరిగివచ్చినప్పుడు, సాతానును, వాని రాజ్య పౌరులను అగ్ని గంధక ములతో మండు గుండములో పడద్రోయుట ద్వారా వారిని తీసివేస్తాడు. "అగ్ని గుండము రెండవ మరణము" ప్రకటన 20:14. మన బైబిలు అధ్యయనమంతటిలో, ఆత్మీయ సందర్భములో, మన "విశ్వాస దృష్టితో"చూచినప్పుడు దేవుని రాజ్యము మరియు సాతాను రాజ్యము చురుకుగా మరియు శక్తివంతముగా పనిజేస్తున్నవి. బైబిలులో దేవుని కథలో, దేవుడు కథానాయకుడు, సాతాను విరోధియైయున్నాడు. కథ ఆది. 1:1లో ప్రారంభమయి ప్రకటన 22:21తో ముగిసిపోతుంది. క్రైస్తవుల బైబిలు అధ్యయన సందర్భములో దేవుని మరియు సాతాను రాజ్యములు తప్పిపోయినప్పుడు, బైబిలులోని ఒకదానికొకటి కలుపు సంఘటనలను మనము అనుసరించలేము. మొదటినుండి చివరివరకు బైబిలు దేవుని కథయైయున్నది. దేవుడు కథనాయకుడు సాతాను విరోధి కాబట్టి, సువార్తలలో మరియు అంత్యదినముల కాలములో దేవుని కథను మనము చదువుచుండగా వారిని మన మనస్సులో ఉంచుకొనవలసియున్నది.

మనమెక్కడ నుండి పిలువబడినామో, మరియు ఎచ్చటికి మార్చబడియున్నామో ఎరుగకుండ సంఘమును గూర్చి ఆలోచించి నప్పుడు, బైబిలులో తెలియజేయబడని సంఘ దృక్పథమును క్రైస్తవులు అభివృద్ధి పరచుకొంటారు. వీరు సంఘమంటే ఏదో ఒక మూడవ తత్వముగా చేయుపోకడ కలిగియున్నారు. దాని ఫలితము "కేవలము మానవ జ్ఞానము" ప్రకారము ఒక సంస్థను నిర్మించటమైయున్నది (1 కొరింథీ. 3:1-10). సంఘమనగా, తిరిగి జన్మించుట ద్వారా సాతాను రాజ్యము నుండి మార్చబడిన ఒక గుంపు ప్రజలైయున్నారు. సంఘము అనగా "బయటకు పిలువబడినవారు" అని అర్థము. యేసుక్రీస్తునందు మరియు దేవుని రాజ్యములో "పరిశుద్ధపరచబడినవారిలో" క్రైస్తవుల క్రొత్తజన్మ మనకొక స్థానమును ఇస్తుంది (ఎఫెసీ. 5:5; కొలొస్స. 1:13, 14).

దేవుని ద్వారా ఒక ప్రత్యేకమైన పని యేసుకు అప్పగింపబడినది. ఆయన పనిని నెరవేర్చుటకు, తన తండ్రి రాజ్యము యొక్క పరిధిలోనే, దేవుడు యేసుకు రాజుగా, ప్రధానయాజకునిగా అధికారమిచ్చియున్నాడు. హెబ్రీ. 1:18; 2:10; 4:14 చూడండి. ఈ "బయటకు పిలువబడిన" ప్రజలకు యేసు శిరస్సైయున్నాడు. క్రైస్తవులు, తన కుమారుని రాజరికము క్రింద దేవుని రాజ్యపౌరులై యున్నారు (1 కొరింథీ. 15:24; ఫిలిప్పీ. 3:20, 21). "మానవ జ్ఞానము" ద్వారా లోకము, "సంఘము" అను మాటతో, దేవుని వాక్యమును దాటివెళ్ళు మరేదో ఒక దానిని తయారు చేసినది. దేవుని రాజ్యము మరియు సాతాను రాజ్యము అను అవగాహన లేకుండ ప్రజలు బైబిలు చదివినప్పుడు, ఇది ఎప్పుడూ సంభవిస్తూనే ఉంటుంది. తరువాత ఆలోచనకు మన మనస్సులను త్రిప్పక ముందు ముందుమాటను మరొకసారి చదవటం అవసరమవవచ్చును.

**ఉపోద్ఘాతము. "పెట్టెలో జన్మించుట."** మనమెన్నుకొనని కుటుంబములోనికి, మంచిగా ఉండాలని మనము కోరుకొనని పరిస్థితులలోనికి మరియు మన గృహముగా మనమంగీకరించని దేశములోనికి జన్మించుటను గూర్చి మనమందరము ఎరిగి యున్నాము. దీనినే ఉపోద్ఘాతములో "జీవితపెట్టె" అని పిలవటం జరిగినది. మన అభిరుచి, వస్త్రధారణ, భాష మరియు మనము మేలుకరమైనవిగా ఎంచుకొను అనేక విషయములను గూర్చి మన సంస్కృతి ఎంత శక్తివంతముగా తాకుతుందో కూడ మనమర్థము చేసికొనియున్నాము. ఒక మత కుటుంబములోనికి జన్మించియుండు పరిస్థితి, సాధరణముగా ప్రజలు, క్రైస్తవులు, హిందువులు, ముస్లీములు, బౌద్ధులు, యూదులు మరియు మరియొక మతముతో గుర్తింపబడుటకు కారణమవుతుంది. మత

కుటుంబము లేక మతములేని కుటుంబములోనికి జన్మించి యుండుట, ప్రజలు జీవించు "జీవితపుపెట్టి"పై మరులుకొలుపు ప్రభావము కలిగిఉన్నది.

"సంఘమనగా ఏమిటి?" అను ప్రశ్నకు జవాబు నేనెక్కడ కనుగొంటాను?" అని మనమడుగుతాము. అది నేను దేవుని వాక్యమును చదువుట ద్వారా తెలుస్తుందా లేక లోక సంస్కృతి నుండి తెలుస్తుందా? మనలో చాలా మంది "నేను బైబిలు చదువుట ద్వారా తెలిసికొంటాను" అని వెంటనే చెబుతారు. దయచేసి ఈ ఊహను ఆలోచించండి: "ఎప్పుడూ బైబిలు చదువు అనేకమంది, ఇంతకు ముందే వారేమి నమ్మారో, వాటినే లేఖనాలు చెబుతున్నాయి అనుకొంటారు." అనేకమంది తాము గుర్తింపబడిన ఒక గుంపును గూర్చి సాధారణముగా కనుగొనేదేమంటే, ఆ గుంపు యొక్క విశ్వాసము, వెనుకకు తిరిగి వారి నాయకుడు లేక వారి ఉద్యమము వైపుకు వెళుతుంది. ఈ "పెట్టి" నుండే క్రైస్తవులు మన "ఆత్మలను" విడుదల చేసికొనవలెను ఎందుకంటె ఇక్కడే సాతానుడు "వెలుగుదూత వేషము వేసికొంటాడు" 2 కొరింథీ. 11:14.

ఒక మంచి బోధకుడు, దాని అసలు ఏర్పాటులో లేఖనము యొక్క భావమే మిటో అర్థము చేసికొనుటకు మొదట వెదకుట ద్వారా, లేఖనము యొక్క అర్థమిది అని అతడు/ఆమె ఆలోచించు దానిని నియంత్రించుటకు ప్రయత్నిస్తాడు. లేఖనము యొక్క అర్థమేమిటో తెలిసికొను స్థాయిలో మనముండము. లేఖనముల భావ మేమిటను దానిని గూర్చి సొంత నిర్ణయము చేయుట ఈ పాఠములు చదువు ప్రతివ్యక్తి యొక్క పనియైయున్నది. గ్రంథకర్త తన ఊహను తెలియజేసినాడు.

ప్రతి పాఠములో లేఖనములకు సంబంధించి సంక్షేప వివరణ చేయబడినది. ఈ వివరణలు ఈ పుస్తకములో పాఠము నుండి పాఠముకు **"వరుస ఆలోచన సరళిని"** ఏర్పరుస్తుంది.

**మొదటి పాఠము:**

> *ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను.*
>
> *రోమా 8:29*
>
> *దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము; ఈ జ్ఞానము మరుగైయుండెను, జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను. 1 కొరింథీ. 2:7*

తన సొంత పరిపాలన మరియు యాజకత్వ పరిధిలోనికి సాతాను రాజ్యము నుండి పాపులను పిలచుటకు యేసుక్రీస్తు దేవుని రాజ్యమును ప్రకటించినాడు; అప్పుడు మనము మన పాపములనుండి స్వతంత్రులమై దేవుని కుమారులుగా అభివృద్ధి చెందుటకు సహాయపడుటకు దైవ సహవాసము కలిగియుండవచ్చును. మనలను సృజించుటలో, ఇది మాత్రమే దేవుని ఉద్దేశమైయున్నది; కాబట్టి దేవుని కుమారులుగా క్రైస్తవుల గుర్తింపు, మన వ్యక్తిగత విశ్వాసపు ప్రారంభమయి ఉన్నది.

**రెండవ పాఠము:** జీవాత్మల రూపకల్పన, మనలను సృజించుట కొరకైన దేవుని ఉద్దేశ ముతో పొసగియున్నది. తన నిత్యరాజ్యములో మహిమగల పాత్ర కొరకు దేవుడు మానవులను సృజించినాడు; కాబట్టి ఆయన ప్రతి ప్రత్యేక ఆత్మలోను, మహిమ, ఘనత, సాంఘిక అంగీకారము మరియు భద్రత కొరకు దృఢమైన అవసరతను సృష్టించి యున్నాడు. మన ఆత్మే, మనస్సు, హృదయము మరియు మనస్సాక్షి యొక్క సామర్థ్య ములతో ఉన్న "మనము." మానవులు రెండు భాగములుగా సృజింపబడినారు. మన శరీరములు మన "ఆత్మలకు" సాధనములు, వాటితో మనము "మాట్లాడుతాము, క్రియచేస్తాము." యాకోబు 2:12; రోమా 6:13. మన శరీరములు కూడ సహజ అవసరతలు కలిగిఉన్నవి, అయితే మన ఆత్మల యొక్క జీవము అతి ప్రాముఖ్యమైనదై ఉన్నది (మత్తయి 6:25).

ప్రజలందరిలోను ఉండి మనలను కదిలించు శక్తి, దేవుడిచ్చిన అవసరతల కొరకు తృప్తిని వెదకు తృష్ణయైయున్నది. ప్రతి సహజ అవసరత కొరకు క్రైస్తవులకు తృప్తినిచ్చుటకు దేవుని రాజ్యములో యేసు ఇప్పుడు ప్రణాళికలను ఇస్తున్నాడు. మన అవ సరతలన్నిటి తృప్తి కొరకు ఆయన ప్రణాళిక మనకు నిరీక్షణనిస్తుంది. సాతానుడు అబద్ధములను ఇస్తున్నాడు. ఒక అవసరత తృప్తి కొరకు వాడు ప్రణాళికనిస్తే, అది ఒక వ్యక్తిలో ఇతర అవసరతల తృప్తి కొరకు నిరీక్షణను మూసివేస్తుంది. ఒక వ్యక్తి జీవితములో వ్యాకులత దాడులను పుట్టించు, విభేదములు మరియు నిష్ఫలతకు ఇది కారణమవుతుంది. ఫలవంతముగా ఉండి చురుకుగా కదులుటకు ఒక వ్యక్తి యొక్క శక్తిలో, బలహీనత ఫలితమవుతుంది (2 పేతురు 1:8). పునరుత్పత్తి సామర్థ్యము కలిగియుండుటకు మానవుల యొక్క శక్తి, దేవుడు మనలో సృజించిన అవసరతలు మరియు వాటి తృప్తి కొరకైన ఆయన లక్ష్యముల మధ్య పుట్టినది.

**మూడవ పాఠము:** పిల్లలకు అవకాశాలు ఇవ్వబడతాయి; కాబట్టి దేవుడు ఆదాము హవ్వలకు అవకాశము ఇచ్చినాడు. ఆదికాండము ఒకటినుండి మూడు అధ్యాయముల లోని సంకీర్ణ వృత్తాంతము, బైబిలులోని దేవుని కథలో కథనాయకుడు, విరోధి మరియు కథను మనకు పరిచయం చేస్తుంది. ఇంకా బ్రతికియున్న మనకొరకు యేసు తిరిగివచ్చి నప్పుడు కథ ముగింపు సంభవిస్తుంది. ఇంతకు ముందే భౌతికముగా మరణించిన వారికి కథ ముగింపు పరిష్కారమైయున్నది. వారంతా దేవుని దగ్గరకు తిరిగి వెళతారు. "చిన్న పిల్లలు" మరియు "వాగ్దాన సంతానము" దేవునితో ఉండుటకు ఆహ్వానింప బడతారు. "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును" ప్రకటన 20:15.

ప్రజలందరి జన్మ మార్గము తిరిగి ఆదాము దగ్గరకు వెళ్ళుటవలన, మనలను దేవుడు ఎందుకు, ఎలా సృజించినాడను దానిలోని క్రైస్తవుల విశ్వాసము, మనము పొందుదాని పట్ల

మనమెలా వ్యవహరించాలో తీర్మానిస్తుంది. మానవులు "మంచి చెడులు ఎరుగు" సామర్థ్యమును కలిగిఉన్నారు (ఆది. 3:22). మనము నమ్మినది మంచి లేక చెడు అను మన రెండు జాబితాలు, మనము పరిపక్వత దశకు చేరిన తరువాత మన మనస్సాక్షుల ద్వారా పరీక్షింపబడతాయి. మనము నమ్మినది చెడు అని మనము అనుకొనినప్పుడు క్రైస్తవులు దోషారోపణ అనుభూతిని అనుభవిస్తారు. చెడు అనగా మంచికానిది-ప్రయోజనములేనిది. ఎందుకు, ఎలా వారు సృజింపబడి నారను దానిలో విశ్వాసములేని పరిపక్వత చెందిన ప్రజలు, "వారు చెయవలెనని తెలిసిన దానిని చేయనందుకు తమ తరువాతి దినములన్నిట, లేక ఎందుకు ఎలా వారు సృజింపబడినారను దానిలో వారి విశ్వాసము అభివృద్ధి చెందువరకు, వారి దోషారోపణతో వ్యవహరించవలసియున్నది. ఇది మొదటి పాఠము నుండి మానవులను విమోచించుటను గూర్చి అది మనలను దేవుని కథలోనికి నడిపిస్తుంది. వారి విశ్వాసము కొరకు ఈ మార్గమును అనుసరించని క్రైస్తవులు, వారి బైబిలు అధ్యయనములో కృపను గూర్చిన అంశమును అర్థము చేసికొనలేరు.

**నాలుగవ పాఠము:** "మంచి చెడులు ఎరుగు" మానవ సామర్థ్యము, తమలో తమకు మరియు దేవునికి వారికి మధ్య సంబంధములను సృష్టించినది: పోరాటములు విస్తరించినవి. పరిపక్వత చెందిన ప్రజలు, తమ మనస్సులో తాము కలిగియున్న మంచి చెడుల జాబితా మరియు వారి మనస్సాక్షులు పనిచేయుట మధ్య వారి "ఆత్మల"లో పోరాటములు విస్తరించుచున్నవి. తాము పరిపక్వత చెందిన తరువాత, ప్రతి వ్యక్తి అతను/ఆమె తమ్మును తాము పరీక్షించుకొంటారు, ముఖ్యముగా వారి ప్రవర్తనను పరీక్షించుకొంటారు, మనము చేసినది మంచిది కాదు అని మనమనుకొనినప్పుడు "మనలను" మనము దోషులుగా ఎంచు కొంటాము. మన మనస్సాక్షులపై ఉన్న దోషము, దేవునితో మన సహవాసములో పోరాటానికి కారణమ వుతుంది. సాంఘిక అంగీకారము కొరకు దేవుని దగ్గరకు పరిగెత్తుటకు బదులు, ప్రజలు తమ సృష్టికర్త నుండి దాగుకొనుటకు కోరుకొంటారు.

దేవుని దృక్పథము నుండి చూస్తే, పరిపక్వత చెందిన ప్రజలందరు పాపులైనారు; కాబట్టి, దేవుడు, మనుష్యులకు మధ్య వివాదము విస్తరించినది. దేవుడు, "ఉన్నత లోకమందు మహామహుడు" హెబ్రీ. 1:4. "అందరును పాపము చేసి దేవుడు అను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" రోమా 3:23. ఎందుకు? ఎందుకంటె మనము "మంచి చెడ్డలను ఎరుగు" సామర్థ్యము కలిగియున్నాము. సమస్య ఏమిటంటే: పరిపక్వత చెందిన ప్రజలు, మనము మంచి చెడులను గూర్చి నేర్చుకొనుచుండగా, మంచిని గాని లేక చెడును గాని ఎన్నుకొనవలసిన బాధ్యతను కలిగియున్నాము.

ఈ వివాద సమస్యకు దేవుని పరిష్కారము, విశ్వాసము ద్వారా కృపయైయున్నది. యేసుక్రీస్తు వచ్చి; దేవుని రాజ్యమును ప్రకటించి, మన పాపముల కొరకు తన్నుతాను "ప్రాయశ్చితార్థబలిగా" దేవునికి అర్పించుకొనక ముందు, ఆయన నిబంధననందలి వారి విశ్వాసమును బట్టి, దేవుడు ప్రజలను నీతిమంతులుగా లెక్కించినాడు. ఇప్పుడు, వారి క్రొత్తజన్మ ద్వారా యేసు రాజ్యములోనికి మార్పుచెందిన క్రైస్తవులకు ఆయన కృపను అనుగ్రహిస్తున్నాడు. విశ్వాసులైన క్రైస్తవులు ఆత్మీయముగా ఎదుగుచుండగా విశ్వాసము ద్వారా నీతిమంతులుగా ఆనందిస్తున్నారు (రోమా 4:25). పరిపక్వత చెందిన ఇతర ప్రజలందరూ సాతాను రాజ్యములో ఉండిపోయినారు.

**అయిదవ పాఠము:** మొదటి నాలుగు పాఠములలో తెలియజేసిన లేఖనములయందు విశ్వాసము కలిగిన వ్యక్తి, బైబిలులోని కథను తేలికగా చదువుటకు ఆరోగ్యకరమైన స్థితి కలిగిఉంటాడు. పాతనిబంధనలో దేవుని కథను చదువుట కొరకు వరుస విశ్వాస నిర్మాణము; క్రొత్తనిబంధలోని వృత్తాంతమును సరిగా అనుసరించుటకు క్రైస్తవులను సిద్ధపరచుట కొరకు విలువైనదైయున్నది. దేవుని కథలోని ఇతివృత్తములో, పిల్లలను అభివృద్ధిపరచుటకు ఆయన ఉద్దేశము కలిగియున్నందున, సాతానుడు, మానవుల కొరకైన దేవుని చిత్తమును భంగపరచుటకు పని జేస్తున్నాడు.

ఆదాము నుండి మోషే వరకు ఉన్న ప్రజలకు నిబంధనలను అనుగ్రహించుట ద్వారా మానవులతో సహవాసమును నిర్వహించుటకు దేవుడు మెల్కీసెదెకు యాజకత్వమును ఉపయోగించినాడు. ఆయన నిబంధనలు జీవనియమములు మరియు వాగ్దానములు కలిగియున్నవి (ఆది. 26:4, 5). జీవనియమము ప్రకృతి నియమమువలె పాపమును ఆరోపింపదు; అయితే ఆదాము నుండి మోషేవరకు దేవుని నిబంధనల యందు విశ్వాసము లేనివారిపై మరణము ఏలినది. రోమా 5:12-14 చూడండి. యేసుక్రీస్తు యాజకత్వము మెల్కీసెదెకు యాజకత్వ క్రమమునకు చెందినదైయున్నది. దేవుని సమీపించుట కొరకు ఒక క్రైస్తవుని విశ్వాసము, పనిజేస్తున్న యాజకత్వము కలిగినదైయుండవలెను. యేసుక్రీస్తు యాజకత్వము, తనను ప్రధాన యాజకునిగా, తన సొంత రక్తము పాపపరిహారార్థబలిగా, జీవనియమము మరియు క్రైస్తవుల స్వాస్థ్యము యొక్క వాగ్దానములను కలిగియున్నది (హెబ్రీ. 8:10-12). యేసుక్రీస్తు మన ప్రధాన యాజకునిగా, రోజుకు ఇరవైనాలుగు గంటలు క్రైస్తవులకు సేవజేస్తున్నాడు (1 యోహాను 2:1-3).

**ఆరవ పాఠము:** పాత నిబంధనలోని దేవుని కథ, భక్తిలేని గొప్ప జనసమూహము నుండి తన నిబంధనలయందలి విశ్వాసము ద్వారా జీవిస్తున్న తన ప్రజలను ప్రత్యేకపర చుటకు, దేవుడు చేసిన ప్రధాన కదలికలను కలిగియున్నది. ఈ భక్తిలేని ప్రజలందరి ఆత్మలు దేవుని దగ్గరనుండి వచ్చినవి. ఆ ఆత్మలన్ని మంచి చెడులు ఎరుగు సామర్థ్యము కలిగి ఉన్నవి; కాబట్టి వారి మనస్సులు, మనస్సాక్షులు పరిపక్వత చెందిన తరువాత, వారు అపరాధముతో వ్యవహరిస్తున్నారు. తృప్తికొరకు వారికి నిరీక్షణ నిచ్చుటకు చేయతగిన ప్రణాళిక లేకుండ వారందరు దేవుడిచ్చిన సహజ అవసరతలు

కలిగి ఉన్నారు. వారి జీవితములను పాలిస్తున్న పాప మరణముల ఫలితము యొక్క సంక్షేపము కొరకు దయచేసి రోమా 1:18-32; 5:21 చదవండి.

నోవహు కాలములో మరియు అబ్రాహాముతో దేవుడు ఒక ప్రధాన కదలికను చేసియున్నాడు. ఆది. 12:1-3లో దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దానములు, యేసు తన తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళిన తరువాత జీవించిన ప్రజలందరి ద్వారా, అర్థము చేసికొనబడి, నమ్మబడి మరియు విశ్వాసము ద్వారా అంగీకరించబడవలసియున్నది. క్రైస్తవులు దేవుని సంతానమైయున్నారు అలాగే అబ్రాహాము సంతానము కూడ అయిఉన్నారు. ఒకటి లేకుండ మనము మరొకటై ఉండలేము (గలతీ. 3:26-29). క్రైస్తవులు "వాగ్దాన నిబంధనలను" అంగీకరించియున్నారు. చిన్నపిల్లలతో కలిపి, "వాగ్దాన సంతానము" మాత్రమే, భూమిమీద దేవుని రాజ్యములో పౌరసత్వము కలిగిన ప్రజలై యున్నారు. అబ్రాహాముతో చేయబడిన నిబంధన యూదులు అన్యులు ఇరువురిని కలిగియున్నది; కాబట్టి యేసు తన తండ్రి కొరకు కడుతున్న సంఘము "దేవుని ఇశ్రాయేలు"గా గుర్తింపబడినది (గలతీ. 6:16).

**ఏడవ పాఠము:** "తన ప్రజలలో దేవుని రాజ్యము"ను గూర్చిన అంశము, యేసుక్రీస్తు ద్వారా బోధింపబడిన ఒక గంభీరమైన నీతి సూత్రమైయున్నది. అయినప్పటికి అది చాలా సాధారణమైనది. అర్థము చేసికొనుట, నమ్ముట మరియు విశ్వాసము ద్వారా అంగీకరించుటవలన దేవుని రాజ్యము మనలో ఉంటుంది. అది, క్రైస్తవులు యేసు శిష్యులవుట ద్వారా తమ "విశ్వాస ద్వారము"ను విశాలముగా తెరచుటను కోరు కొంటుంది. శిష్యులుగా ఉండుట అనగా, మన మనస్సులు, హృదయములలో రాజ్యములోని జీవమును గూర్చిన ఆయన బోధలను నేర్చుకొని వాటిని అభ్యసించుటయైయున్నది. "నశించిన దానిని వెదకి రక్షించు" యేసు పనిలో కలియుట క్రైస్తవుల పెద్ద అభ్యాసమైయున్నది. మనము "అగ్నిచేత పరీక్షింపబడిన" విశ్వాసమును కలిగి యున్నాము; మన శీలము, వ్యక్తిత్వము మరియు ప్రవర్తనలో యేసు సారూప్యములోనికి మారుట ద్వారా మనము మన పరీక్షలకు సమాంతరముగా ఉంటాము.

ఏడవ పాఠములోని అంశము, క్రైస్తవ ఎదుగుదల మార్గముపై సరైన వరుస క్రమము కలిగి లేదు. అది ఒక గమ్యమైయున్నది. క్రైస్తవుల అంతరంగములో దేవుని రాజ్యము ఉండవలెనను కారణమును బట్టి, యేసుక్రీస్తు పరలోకము నుండి భూమిపైకి పంపబడినాడు. లూకా 17:20, 21లోని లేఖనము, పుట్టుక నుండి సమాధి వరకు మన సృష్టినందలి దేవుని ఉద్దేశమునకు సంబంధించి, మన జీవితములను నీడవలె కప్పుతుంది. ఇది మన స్వాస్థ్యమును కూడ ముందుగా చూపిస్తుంది (రోమా 8:18-25). చిన్న పిల్లలు దేవునిరాజ్య ప్రతినిధులని యేసు తెలియజేసినాడు. క్రైస్తవులు దేవుని పిల్లలుగా దత్తత తీసికొనబడినవారు; కాబట్టి మనము ఆయన రాజ్యమును అందలి జీవమును స్వతంత్రించుకొంటాము (ప్రకటన 21:7).

పాత నిబంధన చదువుచుండగా "లోతైన ఆలోచన" లేక ఒకవేళ "గాఢమైన ధ్యానము" నభ్యసించుటకు, క్రైస్తవులను పురికొల్పుటకు ఈ పుస్తకమునందలి వరుస క్రమములో ఏడవ పాఠము ఉంచబడినది. దేవుడు మానవులతో పనిచేయుట మనము చూస్తాము. విశ్వాసము గలిగిన ప్రజలలో ఆయన రాజ్యపు జీవితమును అభివృద్ధి పరచుటకు ఆయన ఇంతకు ముందు పనిజేస్తూ ఉన్నాడు. వారిలో దేవుని రాజ్యము కలిగియున్న శేషించిన ప్రజలున్నారు. వారిలో కొంతమంది హెబ్రీ పత్రిక పదకొండవ అధ్యాయములో గుర్తింపబడియున్నారు. పాత నిబంధనలో మనమెదుర్కొను ప్రతి వృత్తాంతములోను దేవుడు తన్నుతాను బయలుపరచుకొనినాడు. ఒక ప్రత్యేక పరిస్థితిలో దేవుడేమిచేస్తున్నాడో దానిని ప్రతి వృత్తాంతము ఎలా తెలియజేస్తుందో మనము ఆలోచించవచ్చును. "ఈ కథ ఈ సందర్భములో ఎందుకు ఉంచబడినది?" అని మన మడుగుతాము. ఆ తరువాత, "ఆయన మనలను ఎందుకు ఎలా సృజించినాడను దానికి, దేవుడు చేసినది ఎలా సంబంధించి ఉన్నది?" అని అడుగుతాము. దేవుని ప్రధాన కదలికలను ముఖ్యముగా యేసుక్రీస్తు ద్వారా చేయబడినవాటన్నిటిని క్రైస్తవులు అర్థము చేసికొనిన తరువాత, దేవుని రాజ్యము ఎక్కడ కనుగొనబడవలెనను దానిని గూర్చి సాధారణమైన అయితే లోతైన యేసు ప్రకటనను అంగీకరించుటకు మనము సిద్ధముగా ఉంటాము (మత్తయి 6:10). మన "ఆత్మల"లో మరియు మన ప్రవర్తన పద్ధతులలో క్రైస్తవులు దేవుని రాజ్య జీవమును కలిగియున్నారు. ఇది మన అవసరతలైన ఘనత, మహిమ మరియు సమాధానము యొక్క తృప్తి కొరకు నిరీక్షణను ఇస్తుంది (రోమా 2:6-11). యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు, మనము నిత్య ఘనత, మహిమ మరియు సమాధానము పొందుతామని "మన"లో మనము నిరీక్షణ కలిగి ఉంటాము (1 పేతురు 1:7). మన సహజ అవసరతలలో ఒకదానికి తృప్తి కలుగునను నిరీక్షణ లేని మనిషి కలతచెందుతాడు మరియు విచారముగా ఉంటాడు.

**ఎనిమిదవ పాఠము:** బైబిలులో మూడొంతులు లేవీయ యాజకత్వ యుగమునకు సమర్పింపబడుటవలన, "దాస్యమను కాడి"యైన వర్గమునకు చెందిన చట్టముతో దేవుడు లేవీయ యాజకత్వమును ఎందుకు నియమించినాడో తెలిసికొనుటకు క్రైస్తవులను అది తొందరపెడుతుంది (గలతీ. 5:1). "ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది" కనుక దానిని పాటించని వారిని అది దాసులుగా చేసి కొన్నది (రోమా 3:20). రోమా 7:7-25లో, పరిపక్వత చెందిన ప్రజలు వారి పాపములను ఎరిగిన తరువాత పాపము "దాస్యమను కాడి" ఎలా అవుతుందో పౌలు వివరణను చూడండి. యేసుక్రీస్తును పంపుటకు దేవునికి కాలము సంపూర్ణమగు వరకు, లేవీయ యాజకత్వము క్రింద జీవించిన ఇశ్రాయేలు ప్రజలు, "సంరక్షకులు మరియు గృహ నిర్వాహకుల" క్రింద ఉంచబడినారు (గలతీ. 4:2). నూతన నిబంధనలో, వివేకముతో దేవుని కథను అనుసరించుటకు, దేవుని మరియు "లేవీయ యాజకత్వము యొక్క ఉద్దేశము"ను క్రైస్తవులు అర్థము చేసికొనవలసియున్నది.

క్రైస్తవులు మరియు బైబిలు ఎలా చదువవలెనో నేర్చుకొన కోరుకొనిన ప్రజల ద్వారా వరుస అధ్యయన పద్ధతిలో ఈ అంశము సమీపింపబడుటకు ఒక కారణమును క్రింది ఆలోచన ఉదహరిస్తుంది.

దయచేసి ఆలోచించండి: దేవుడు మోషేకు ఇచ్చిన ధర్మశాస్త్రము పాపములను ఒప్పుకొన జేసినట్లు మెల్కీసెదెకు యాజకత్వము పాపులను ఒప్పుకొనజేయలేదు కాబట్టి మెల్కీసెదెకు యాజకత్వమునకు బదులు లేవీయ యాజకత్వము ఇవ్వబడినది. లేవీయ యాజకత్వమునకు బదులు యేసుక్రీస్తు యాజకత్వమును మార్చినప్పుడు, ధర్మశాస్త్రము తిరిగి మరల జీవనియమముగా మార్చ బడిచనది (హెబ్రీ. 7:11-17). ప్రకృతి నియమమువలెనే, జీవనియమము చట్టమును అతిక్రమించువారిని ఒప్పించదు; ఈ రెండు ధర్మములు జీవమును వివరిస్తాయి. మన ఆత్మల కొరకైన జీవనియమమును ఎరుగని వ్యక్తి, ప్రకృతి నియమము ఎరుగని వ్యక్తి ఏ స్థితిలో ఉంటాడో అదే స్థితిలో ఉంటాడు; జీవము కూడ కలిగి ఉండడు.

అతను ఎందుకు, ఎలా సృజింపబడినాడో ఎరుగని వ్యక్తి; ఆదాము, హవ్వలు నిబంధనను మీరటంవలన, అతని మానసిక సామర్థ్యములో కలిగియున్నవాటిని అనగా, అబ్రాహాము సంతానముగా అతని గుర్తింపు; క్రొత్త నిబంధన; మన హృద యములు, మనస్సులపై దేవుడు వ్రాయ కోరుకొనిన జీవనియమములను గుర్తించడు: ఇలాంటి వారు, లేవీయ యాజకత్వ ఉద్దేశమును అర్థము చేసికొను స్థితిలో లేనివారే. వరుస అధ్యాయన క్రమములో యాజకత్వ అంశము సమీపింపబడక పోయినట్లయితే, యాజకత్వ మార్పుకు దేవుని ఉద్దేశమును వివరింప ప్రయత్నించుట అవివేకము. సందర్భము లేకుండ లేవీయ యాజకత్వమును తెలుపు ప్రజల ద్వారా అనేక తప్పుడు ఉద్దేశములు తెలియజేయబడినవి.

ముందుమాటలో మరియు పైన చెప్పిన పాఠములలో తెలియజేయబడిన లేఖనముల యందు విశ్వాసముగల క్రైస్తవులు, లేవీయ యాజకత్వము యొక్క ఉద్దేశమును చర్చించుటకు సిద్ధపడి ఉంటారు. దేవుడు తన ప్రణాళికను నిర్వహించు టకు యాకోబు ద్వారా అబ్రాహాము సంతానమునకు చేసిన వాగ్దానము తుదకు జాతులన్నింటి నుండి పిల్లలను కలిగియుండుట అని వారు అర్థము చేసికొనినారు. అబ్రాహాము "పరిపూర్ణమైన విశ్వాసము" కలిగియున్నాడు (యాకోబు 2:22). కాబట్టి దేవుడు, అబ్రాహామునకు చేసిన వాగ్దానమునకు, భూమిమీద మిగిలిన మానవ కథను అప్పగించినాడు. ఐగుప్తు నుండి మోషే బయటకు తీసికొనివచ్చిన ఇశ్రాయేలీ లయులలో అత్యధికులు పాపులు అని మనమర్థము చేసికొనినాము; అయితే అనేకు లకు వారు పాపులని తెలియదు. మోషే తయారు చేసిన ధర్మశాస్త్రము వారికి వారి పాపములను తెలియజేసినది. ఆయన మోషేతో మరియు ఇశ్రాయేలీయులతో ప్రధాన కదలిక చేయుట అబ్రాహాము ద్వారా "వాగ్దాన సంతానము"నకు దేవుని విశ్వాస్యతయై యున్నది. రోమా 3:1-4 చూడండి.

**తొమ్మిదవ పాఠము:** తొమ్మిదవ పాఠమైన "దేవుని జాతీయ రాజ్యము"ను మరియు పదవ పాఠము "దేవుడు ప్రవక్తలను ఉపయాగించుట"ను ఎనిమిదవ పాఠముతో ఒకే సందర్భములో చదువవలసియున్నది; అయితే వాటిని మన వరుస క్రమ పద్ధతిలో చదువవలెను. ఉదాహరణకు, ఆయన రాజ్య పౌరులైన ప్రజల కొరకు దేవుని ద్వారా ఏర్పాటు చేయబడిన "సంరక్షకులు, గృహనిర్వాహకుల" పద్ధతి తరువాత, కొన్ని సంవత్సరములకు ఇశ్రాయేలు దేశము రూపించబడినది. వారు అరణ్యములో ఉండగా ప్రజలకొరకు, దేవుడు మోషేకు అనేక చట్టములు ఇచ్చినాడు; తరువాత అభివృద్ధిచెందిన ఆ దేశమునకు ఆ చట్టములే ఉపయోగపడినవి. ఇశ్రాయేలు జాతీయ నాయకులు వారి సొంత రాజ్యాంగమును వ్రాయవలసిన అవసరం లేకుండాపోయింది. రాతిమీద దేవుడు వ్రాసిన దానితోపాటు, నాయకుల కొరకు మరియు ప్రజల వ్యక్తి గత జీవితముల కొరకు మోషే ఆ ధర్మశాస్త్ర వాక్యములు సొంతముగా వ్రాసిముగించెను (ద్వితి. 31:24-26).

తన దేశము వారు దౌర్భాగ్యముతో తప్పిపోయినప్పటికి; వారు అన్యులకు సువార్తీక రణ సాధనముగా ఉండవలెనని దేవుడు కోరుకొనినాడు. అన్యుల సంస్కృతి ద్వారా ప్రభావితమయ్యే అపాయమును తప్పించుకొనుటకు, ఇశ్రాయేలు భౌతిక సరిహద్దులతో దేశముగా ఏర్పాటు చేయబడినది. ఇది కూడ తప్పిపోయినది, అయితే దేవుడు, విశ్వాసము ద్వారా జీవించిన వారిలో ఆయన పరలోక రాజ్యము యొక్క ఆత్మీయ జీవితమును అభివృద్ధి పరచుటకు ఓర్పుతో పనిచేసినాడు. "ఇశ్రాయేలీయులపై యెహోవా రాజ్యసింహాసనము మీద కూర్చుండుటకు" ఆయన సొలొమోనులాంటి మనుష్యులను అనుమతించినప్పటికి; ఇశ్రాయేలు దేశము, దేవుని రాజ్యము యొక్క "మానవ పరిమాణము"లో ఉన్నది (1 దిన. 28:5).

**పదవ పాఠము:** ఒక ప్రత్యేక పరిస్థితిని గూర్చి దేవుడు ఎలా ఆలోచించి, ఎలా అనుభూతి చెందుతాడో అర్థము చేసికొనుటకు క్రైస్తవులు బైబిలులోని దేవుని కథలను చదువుతారు. ప్రవక్తలు తమ కొరకు కాక దేవుని కొరకు మాట్లాడినారు. ప్రజలు ఆయన చిత్తమునకు విధేయత చూపనప్పుడు, కొన్ని సమయములలో కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రవక్తల ద్వారా ఇశ్రాయేలీయులతో "అనుదిన వాస్తవికత"ను గూర్చి దేవుడు మాట్లాడుట మనము వినవచ్చును. ఈ దృశ్యములలో, దేవుడు ప్రత్యక్షముగా ప్రజలతో మాటా లాడుట వినునట్లు, మనము ప్రవక్తలను, ఇశ్రాయేలీయులను ప్రక్కన పెట్టవచ్చును. ఇలా ప్రయత్నించి చూడండి; మీకా 2:1-11 చదువుచున్నప్పుడు మీకాను ఇశ్రాయేలీయు లను తీసి ప్రక్కన పెట్టండి. అనేక దేశములలో నేడు అలాంటి పరిస్థితులలో అవే విషయములను దేవుడు మాట్లాడుట మనము వినవచ్చును. మనము దేవుని మాటలు వినినట్లయితే, దేవుని ఎరుగవచ్చును. దేవుని కుమారుని నరావతారము యొక్క ఒక ఉద్దేశము, దేవుని ప్రత్యక్షపరచుట (యోహాను 14:7). "మీరేల నా మాటలు గ్రహింపకున్నారు?" అని యేసు ఇశ్రాయేలీయులను గద్దించినాడు (యోహాను 8:43). వారు దేవుని ఎరిగియున్నట్లయితే యేసును

ఎరిగియుండెడి వారే. వారు దేవుని ఎరిగి యుండాలి ఎందుకంటె, ఆయన ఇశ్రాయేలీయులకు చేసిన దానిని గూర్చిన ఆయన కథలతో వారు పెంచబడినారు. ఇశ్రాయేలీయులు రాజుగా దేవుని తిరస్కరించినప్పటికి, ఆయన ప్రవక్తల ద్వారా వారితో మాట్లాడి నాడు.

**పదకొండవ పాఠము:** ఈ పాఠము పైన చెప్పిన వరుస అంశముల యొక్క సంక్షేపమై యున్నది. నాలుగు సువార్తలను అవగహనతో చదువుటకు క్రైస్తవులను బలపరచుటకు అది సిద్ధపరచబడినది. క్రీస్తుకు ముందు జీవించిన దేవుని ప్రజలు మరియు మొదటి శతాబ్ధపు క్రైస్తవుల కంటె నేటి క్రైస్తవులు గొప్ప అవకాశమును కలిగియున్నారు: వ్రాత రూపములో మనము పూర్తి కథ కలిగియున్నాము. మన గత బైబిలు అధ్యయనముల ద్వారా మన "విశ్వాస ద్వారము"ను కొద్దిగా విశాలముగా తెరిచియుండుట వలన క్రైస్తవుల బైబిలు అధ్యయనము ప్రతిసారి నూతన అనుభవమవుతుంది. వరుస బైబిలు అధ్యయనము ప్రతిసారి నూతన అనుభవమవుతుంది. వరుస బైబిలు అధ్యయ నములు, నూతనముగా మరియు పురికొల్పు సాధనముగా ఉంటాయి ఎందు కంటె, జీవనియములు మన మనస్సులు, హృదయములపై దేవుని ద్వారా వ్రాయబడియున్నవి (హెబ్రీ 8:10). "పై వ్రాయబడుట" అనగా దేవుని రాజ్య సంస్కృతి మన మనస్సులు, హృదయములలో అభివృద్ధిచెందుట. ఆయన వాక్యమునందలి మన విశ్వాసము ద్వారా మరియు మన ఊహను అన్వయించుట ద్వారా మనము దేవుని ఆయన రాజ్యమును చూడవచ్చును. ఊహించు మానవ సామర్థ్యము, దేవుని గురించి మరియు ఆయన మనకు చేయుచున్న దానిని గూర్చి మనము బైబిలులో చదువు దానిని బట్టి ప్రతిరోజు ఆనందించుటను మనకు మనం ఊహించుకొనుటకు దేవుడిచ్చిన ప్రత్యేక సామర్థ్యము క్రైస్తవులను బలపరుస్తుంది. మనదైనందిన జీవితములలో మన విశ్వాసము వాస్తవమవుతుంది (హెబ్రీ. 11:1, 6).

"మీరు (మనము) సంపూర్ణులు, అనునాంగులు మరియు ఏ విషయములోనైనను కొదువలేనివారె యుండునట్లు" ముద్రించబడుట చూచుటకు మనకు శ్రద్ధ ఉన్నట్ల యితే, "మనలను మనము పరీక్షించుకొనుటకు" ఈ పాఠమును ఉపయోగించుకొన వచ్చును (యాకోబు 1:4). శ్రద్ధ విశ్వాస పరీక్ష యొక్క ఫలితమైయున్నది. క్రైస్తవులు అధికమైన శ్రమల గుర్తులను పొందుచుండగా, మన విశ్వాసము సంపూర్ణమవుతుంది. అనగా, దైవిక ఆత్మీయ సత్యమునందలి మన విశ్వాసమును బట్టి, విశ్వాస వీరుడైన అబ్రాహామువలె- మనమెవరమో అది అవుతాము.

**పండ్రెండవ పాఠము:** నాలుగు సువార్తలలోని దేవుని కథ లేవీయ యాజకత్వయుగము నకు సంబంధించినది. మోషేలాంటి దేవుని ప్రవక్తగా యేసు ఇశ్రాయేలీయులకు సేవచేసినాడు (అపొ. కార్య. 3:22, 23). నజరేయుడైన యేసు "క్రీస్తు" అవుటవలన, దేవుని రాజ్యమును గూర్చి ఆయన నుండి మనము నేర్చుకొనినది తరువాత కాలములో సంఘము కొరకు సువార్తలలో వ్రాయబడినది. అపొస్తలుల కార్యములలో రెండవ అధ్యాయం మరియు ఆ తరువాత ఉన్న ఆయన బోధలన్ని అపొస్తలుల సువార్త అయినది. నాలుగు సువార్తలు, పరిశుద్ధాత్మ ప్రేరితులైన నలుగురు క్రైస్తవుల ద్వారా వ్రాయబడినవి (యోహాను 16:12, 13). ఈ గ్రంథకర్తలు, వరుస క్రమములో వారి కథలను అభివృద్ధిపరచుటకు వ్యక్తిగత వృత్తాంతములను ఎన్నుకొనినారు. వారు ఉత్పత్తి చేసిన దైవిక సాహిత్యము కథ రూపములో తెలియజేయబడుటవలన, బైబిలు విద్యార్థులు, వృత్తాంతములను చదువు, "మూడంచెల" సూత్రములను అన్వయించ వలెను.

మనము వ్యక్తిగత వృత్తాంతమును చదువుతాము. దేవుడు ఏమి చేస్తున్నాడో మనమాలోచిస్తాము మరియు మనము జన్మించిన కారణమునకు సంబంధించి, ఆయన ఏమి, ఎందుకు చేశాడో అర్థము చేసికొనుటకు చూస్తాము. ఈ సాధారణ వాస్తవముల పట్ల అజ్ఞానముగా ఉన్న బైబిలు విద్యార్థులు వాటి విషయములో పదే పదే తొట్రుపడతారు. సువార్తలలోని యేసు బోధల యొక్క అన్వయింపును అర్థము చేసికొనుటలో తప్పిపోవుటే క్రైస్తవులకు అడ్డుబండ అవుతుంది. ఇది మూడు గుంపుల ప్రజలకు సంబం ధించినది:

ఒకటి, యేసు ప్రత్యక్ష సాక్షులైన, **యూదులు.**

రెండు, ఒకటవ పాఠము నుండి మూడవ పాఠము వరకు ఉన్న లేఖనములను ఆధారము చేసికొని జీవిత సూత్రములు **ప్రజలందరికి** బోధింపబడినవి

మూడు, **క్రైస్తవులకు** మరియు క్రైస్తవులు కాగోరిన వారికి మాత్రమే, వేదాంతము, నీతి మరియు అభ్యాసమును యేసు బోధించినాడు.

బైబిలు ప్రతులను చదువు చదువరి, గ్రహీతలకు ఏమి తెలుసని గ్రంథకర్త అనుకుంటున్నాడో దానిని తెలిసికొనవలసియున్నది; లేకపోతే, అతడు/ఆమె ప్రతులను అవగహనతో చదువలేరు. సువార్త మరియు అపొస్తలుల కార్యములలోని ఆయన కథలో దేవుని కదలికలను చదివి అర్థము చేసికొనుటకు, క్రైస్తవులు పాత నిబంధనలోని దేవుని కదలికలను జాగ్రత్తగా అనుసరించవలసి యున్నది. ఉదాహరణకు, అబ్రాహాము, దావీదులను గురించి ఆ రచనలు పొందిన వారికి ఏమి తెలుసో దానిని మనము తెలిసికొనవలసిన అవసరం ఉన్నది; ఎందుకంటె వారి గురించి మనకు తెలుసని క్రొత్త నిబంధన గ్రంథకర్తలు తరచూ నమ్ముచున్నారు. యేసు "అనేక కుమారులను మహిమకు తెచ్చుటను" హెబ్రీ. 2:10 గూర్చిన దేవుని కథ కొనసాగింపు కథ ఎలా అయినదో క్రైస్తవులు గ్రహించగలుగునట్లు, సువార్తలను పాతనిబంధనకు కలుపుట పండ్రెండు, పదమూడు పాఠముల గురియైయున్నది. పండ్రెండవ పాఠము యోహాను సువార్తకు సమర్పింపబడినది. ఆయన ప్రస్తావన, క్రైస్తవుల విశ్వాసము మరియు ఆత్మీయ ఎదుగుదల యొక్క ముఖ్య భాగమును వర్ణిస్తుంది.

1:4, 5 "ఆయనలో జీవముండెను, ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. ఆవెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దానిగ్రహింపకుండెను."

1:12 "తన్ను ఎందరంగీకరించిరో వారి కందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అను గ్రహించెను."

1:17 "ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను, కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను."

"ఇది నాచిత్తము కాదు నాతండ్రి యొక్క చిత్తము పరలోకములో నెరవేర్చబడు నట్లు భూమిమీద నెరవేర్చబడవలెను" అని యేసు పదేపదే ప్రకటించిన అనేక సంభాషణలను యోహాను వ్రాసియుంచినాడు. యోహాను పరిశుద్ధాత్మ మనలో నివసించు ఆశీర్వాదమును మరియు క్రైస్తవ నాయకత్వము కొరకు "తువాలు, పళ్ళెము" యొక్క మనస్థత్వమును పరిచయము చేసినాడు (యోహాను 7:37-39; 13:2-5).

**పదమూడవ పాఠము:** ఏకరూప (synoptic) సువార్తలలోని దేవుని కథ, యేసు క్రీస్తు మరియు సాతానుకు మధ్య అతి ఉగ్ర పోరాటమును బయలుపరచినది. సిలువపై యేసు సొంతమరణము ద్వారా సాతాను మరణాధికారమును తీసివేసి, జీవమును బోధించుటకు దేవుడు తన కుమారుని "మనుష్య కుమారుడు"గా పంపినాడు. సాతాను శక్తులకు విరోధముగా పోరాడుట కొరకు తర్ఫీతు నిచ్చుటకు యేసు కొంతమంది మంచి పురుషులను, స్త్రీలను ఎన్నుకొనినాడు. దేవుడు తనప్రజల కొరకు లేవీయ యాజకత్వము ద్వారా చేసిన ఏర్పాట్లను సాతాను ప్రజలు తమ ఆధీనములోనికి తీసికొనినారు. ఆ నియమము యొక్క ఎముకల గూడు మిగిలియున్నప్పటికి, మత/రాజకీయ పక్షముల వారి ద్వారా అది నాశనము చేయబడినది. అయినప్పటికి, ప్రజలం దరితో కలిపి, పరిసయ్యులు, సద్దూకయ్యులకు కూడ యేసు ఇంకా దేవుని రాజ్యమును ప్రకటించినాడు. దేవుని రాజ్యములోని జీవనియమమును బోధించుటకు, ప్రకృతిని గూర్చి మరియు ప్రజల నాశనకరమైన అభ్యాసములను గూర్చి యేసు ఉపమానము లను ఉపయోగించినాడు. సువార్తలలోని దేవునికథ, భూమిమీదనున్న ప్రతివ్యక్తి కొరకు దేవుని ప్రేమను తెలియజేసినది. ఆయన నిత్య రాజ్యములో యేసులాంటి అనేకమంది కుమారులను కలిగియుండునట్లు, తన ఏకైక కుమారుని సిలువకు అప్పగించుట దేవుని చిత్తమైయున్నది.

**పద్నాలుగు నుండి పదిహేడు పాఠములు:** నాలుగు సువార్తల అధ్యయనము కొరకు మన మనస్సులు, హృదయములను సిద్ధపరచుటకు ఒకటి నుండి పదమూడు పాఠములు రూపింపబడినవి. మనము సువార్తలలోనే "కృపాసత్యములను" అర్థము చేసికొంటాము. యేసు "అధిపతి, రక్షకుని"గా తన పాలన కొరకు ఈ రెండింటిని బోధించినాడు (అపొ. కార్య. 5:31). యేసు రాజుగా, తన పౌరుల కొరకు, జీవమును గూర్చిన సత్యమును బయలుపరచినాడు. "ఆదామునందు" భూమిపై జీవించుట ద్వారా ప్రధాన యాజకునిగా సేవచేయుటకు, యేసు మన ప్రధాన యాజకునిగా తన్నుతాను సిద్ధపరచుకొనినాడు. "క్రీస్తునందు" క్రైస్తవుల కృపకొరకు ఆయన తన్నుతాను బలిగా అర్పించుకొనినాడు.

సువార్తలలో దేవుని ప్రధాన కదలిక, తాను వాగ్దానము చేసిన క్రీస్తును పంపిం చుట. యేసు బోధలను తన పరిపాలన కొరకు సరైన వరుస క్రమములో ఏర్పాటు చేయుట కష్టమైన పని. "క్రీస్తునందు"గా గుర్తించబడిన క్రొత్త రాజ్యము, "ఆత్మసంబంధ మైన ప్రతి ఆశీర్వాదము"లో క్రైస్తవులు విశ్వాసము కలిగియుండుటను కోరుకొంటుంది. తండ్రియైన మన దేవుడు, యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ద్వారా ఈ దీవెనలన్నిటిని విశ్వాసులైన క్రైస్తవులు అనుభవించునట్లు వారికొరకు ఏర్పాటుచేసినాడు. అవి మన ఆత్మీయ ఎదుగుదల కొరకు ఇవ్వబడినవి. ఎఫెసీ. 1:3-14 చూడండి. అయితే లూకా అపొస్తలుల కార్యములు 1, 2 అధ్యాయ ములలో కొన్ని అంశములను వరుస క్రమములో తెలియజేసినాడు:

ఒకటి, "దేవుని కుడి పార్శ్వమున" అపొ. కార్య. 7:56 కూర్చుండుటకు యేసు పరలోకమునకు తిరిగివెళ్ళినాడు. ఆయన దేవుని రాజ్యసింహాసనముపై కూర్చొనలేదని గమనించండి (1 తిమోతి 6:13-16). తరువాత, దేవుని రాజ్యమును గూర్చి వెంటనే తమ సందేశమును పొందుటకు అపొస్తులులకు సహాయపడుటకు పరిశుద్ధాత్ముడు దిగివచ్చియున్నాడు. దేవుని కుమారుడు తిరిగి పరలోకమునకు వెళ్ళియుండగా మరియు యెరూషలేములో పరిశుద్ధాత్మ అపొస్తలులతో పనిజేస్తుండగా; ఆయనను సిలువవేసిన వారితో కలిపి ఇశ్రాయేలీయులందరి కొరకు ఒక సువార్త కూటముతో యేసు పరిచర్య ప్రారంభించబడినది.

ఫలితము: మూడువేలమంది సాతాను రాజ్యములో నుండి బయటకు పిలువ బడినారు. వారు యేసు రాజ్యమునకు మార్చబడినారు. వారికి సంభవించిన దానినిబట్టి ఈ ప్రజలు సంఘముగా సూచించబడినారు. వారే "బయటకు పిలువబడిన" ప్రజలై యున్నారు. "సంఘము" అను మాటకు అర్థము ఇదే. క్రైస్తవులు మరొక సంస్థను స్థాపించలేరు. మన నూతన జన్మల ద్వారా యేసుక్రీస్తు రాజ్యములోనికి మనము తిన్నగా మార్చబడియున్నాము. "క్రీస్తుసంఘములు" లేక "దేవుని సంఘము" లాంటి సొంతపేరు స్థాపించుటకు బైబిలులో సంఘము ఎప్పుడూ ఉపయోగించబడలేదు. సాతాను రాజ్యములో నుండి క్రీస్తు రాజ్యములోనికి మార్చబడిన ప్రజలను గుర్తించుటకు అది వాడబడినది. క్రైస్తవులు దేవుని రాజ్యపౌరులుగా గుర్తించబడియున్నారు ఎందు కంటె, యేసు రాజ్యములోనికి పాపులను పిలుచుటకు, అపొస్తలులు ప్రకటించవలెనని యేసు వారికి బోధించినది దీనినే.

గత పాఠములలోని లేఖనములను ఆలోచించువారికి మరియు వాటి అన్వయిం పును గూర్చి నా ఊహను ఆలోచించు ప్రతివ్యక్తి కొరకు గత పాఠములు సహాయకర ముగా ఉండాలని నా ప్రార్థన. వారి సొంత అవగాహన, నమ్మిక మరియు విశ్వాసము కొరకు బైబిలును చదువుట ఎంత తేలికో చూచునట్లు క్రైస్తవులను ప్రోత్సాహించుట ప్రధాన గురియైయున్నది. "క్రైస్తవ్యము"గా చూచించబడిన దానిని, అబద్ధప్రవక్తలు మరియు దురాశాపరులైన మనుష్యులు చెరపట్టియున్నారు. కాబట్టి క్రైస్తవులు యేసు యొక్క నిజమైన శిష్యులైయుండవలెను.

వారి ఆత్మీయ ఎదుగుదలతో సమస్యఉన్న క్రైస్తవులకు సహాయపడుటకు మన బైబిలు అధ్యయనము కొరకు వరుస సందింపు చేయబడినది. ఈ పుస్తకములో అవి ఉంచబడినట్లుగా వారు ప్రతి పాఠము యొక్క అంశమును ఆలోచించవలసియున్నది. వారికి వారు స్పష్టముగా లేకపోయినా మరియు ఏదైనా ఒక అంశమునందు వారి విశ్వాసమును ఉంచక పోయినా, దేవుని పిల్లలుగా ఎదుగుటలో వారు ఇబ్బందిపడు టకు ఇదే కారణమైయుండవచ్చును. అంశమును గూర్చిన స్పష్టత కొరకు ప్రతి పాఠములో వ్రాయబడిన లేఖనములను చదువవలెను.

భూమిమీద ప్రతిఒక్కరు దేవుని పిల్లలుగా ఉండుటకు సృజించబడినారని అర్థము చేసికొనిన క్రైస్తవులు, దేవుని ప్రజలను గుర్తించుటకు ఉపయోగింపబడిన వివిధ బైబిలు పదజాలమును తేలికగా అర్థము చేసికొనగలరు. సువార్తలలో యేసు ద్వారా బోధింప బడిన క్రైస్తవ వేదాంతము, నీతి మరియు అభ్యాసములను ధ్యానించుట కొరకు పద్నాలుగు నుండి పదిహేడు పాఠములు సమర్పింపబడినవి. వారి విశ్వాస నిర్మాణము మరియు ఆత్మీయ ఎదుగుదల కొరకు వరుస క్రమములో బైబిలు చదువుట ఎలానో ఇంకా నేర్చుకొనని వారి కొరకు మేము ప్రార్థిస్తున్నాము. మా నిరీక్షణను గూర్చి అడుగు వారికి మేము సహాయపడుతుండగా, విశ్వాసులైన క్రైస్తవులందరిని దేవుడు దీవించును గాక (1 పేతురు 3:15, 16). మన నిరీక్షణను గూర్చి అడగలేని వారి కొరకు "నశించిన దానిని వెదకి రక్షించు" యేసుక్రీస్తు పనిలో మనము చేరిపోదాము.